సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

RNI APTEL / 2018/76380

SK1 one NEWS HD

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 07 సంచిక : 358 | పేజిలు : 08, వెల రూ. 2 రూ/ | గురువారం 12-03-2026

## నా పార్టీకి నేనేంటో తెలుసు.. అన్నీ అబద్ధపు ప్రచారాలే



- తిరుమల పరకామణి చోరీ కేసుపై బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.
- టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, హుండీ కానుకలపై కుట్రలను ఆయన తీవ్రంగా ఖండించారు.
- పరకామణిలో 2025 జనవరిలో జరిగిన చోరీ చేసిన కాంట్రాక్ట్ ఉద్యోగిని అప్పుడే అరెస్టు చేసి, కేసులు నమోదు చేసి, బంగారం రికవరీ కూడా చేశారని భాను ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

తిరుమల పరకామణి చోరీ కేసుపై బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాశ్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ..టీటీడీపై జరుగుతున్న ఆరోపణలు, మిగతా 2లో

## వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్‌పై చీటింగ్ కేసు: చర్చి ట్రస్ట్ పేరుతో రూ. 25 లక్షల మోసం



- చర్చి ట్రస్ట్ రెన్యువల్ కోసం రూ. 25 లక్షలు తీసుకున్న నందిగం సురేశ్
- డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే బెదిరించారంటూ ట్రస్ట్ సభ్యుడి ఫిర్యాదు
- కేసు నమోదు చేసిన విజయవాడ, సూర్యారావుపేట పోలీసులు

వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ మరోసారి చట్టపరమైన చిక్కుల్లో చిక్కుకున్నారు. చర్చి ట్రస్ట్ పునరుద్ధరణ పేరుతో భారీ మొత్తంలో డబ్బు తీసుకుని మోసం చేశారనే ఆరోపణలపై విజయవాడలోని సూర్యారావుపేట పోలీసులు ఆయనపై చీటింగ్ కేసు నమోదు చేశారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కేసు వివరాల్లోకి వెళితే, కాకినాడకు మిగతా 2లో

## రైతులు, లబ్ధిదారులకు ప్రభుత్వం
# ఉగాది కానుకలు

### విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు
### పారిశ్రామికాభివృద్ధి - ఇన్నోవేషన్

- ప్రభుత్వం పని చేసేది బిలియనీర్ల కోసం కాదు
- అధికారులు, ప్రభుత్వం, ప్రజల మధ్య స్పష్టత సమన్వయం లేకుంటే అనుకున్న ఫలితాలు రావని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
- సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 20 నెలల కాలంలో సమష్టి కృషితో ఒక నూతన రాజకీయ, పాలనా సంస్కృతికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.
- అభివృద్ధి-సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. మార్చి 13న అన్నదాత సుఖీభవ నిధులను విడుదల చేస్తామని తెలిపారు.
- అమరావతి చెట్లు, పూలతో రమణీయంగా ఉందన్న ముఖ్యమంత్రి
- పాలనలో సాంకేతికతను మరింత తీసుకువచ్చేలా కార్యాచరణ ఉండాలన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం పని చేస్తుందన్న చంద్రబాబునాయుడు




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. 6వ జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్సులో ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతంలో రోడ్లకు ఇరువైపులా చెట్లు, పూలతో రహదారులు అత్యంత రమణీయంగా ఉన్నాయని, ఇతర ప్రాంతాల్లో కూడా అందంగా మార్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన ప్రభుత్వం పనిచేసేది బిలియనీర్లు, ట్రిలియనీర్ల కోసం కాదనే విషయం అందరూ గుర్తుంచుకోవాలని మిగతా 2లో

## పాడి ఉత్పత్తులు ఇతర
# రాష్ట్రాల్లో విక్రయించవచ్చు

### అది ఫేక్ ప్రచారం... వాటిని నమ్మొద్దు

- దేవాలయాల విధ్వంసంపై వైసీపీ ఫేక్ ప్రచారం చేస్తోందన్న మంత్రి లోకేశ్
- కసాపురం ఆలయ పునర్నిర్మాణ వీడియోలతో తప్పుడు ని ప్రచారం చేస్తున్నారని ఫైర్
- ఆగమ సలహాదారుల ప్రకారమే పాత ఆలయాన్ని తొలగించామని వెల్లడి
- వైసీపీ పేటియం బ్యాచ్ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరిక



పాడి ఉత్పత్తులను ఇతర రాష్ట్రాల్లోనూ విక్రయించుకోవచ్చని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మిగతా 2లో

## నిరుపయోగంగా పర్యాటక శాఖ బస్సులను ఉంచొద్దు



- ఆయా రాష్ట్రాల విధానాల అధ్యయనం
- టూరిజం బస్సుల వివరాలపై మంత్రి ఫైర్
- రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే మేటిగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. హిమాయత్ నగర్ లోని మిగతా 2లో

## ఏపీ పర్యాటక రంగంలో సరికొత్త శకం..
# ఏఐ హబ్‌గా ఆంధ్రప్రదేశ్

### అద్భుతమైన డిజిటల్ పర్యాటక అనుభూతులు

- యువతకు ఉపాధి ని - 'క్రియేటర్ ఎకానమీ'కి ఊతం
- గ్లోబల్ లీడర్‌గా ఆంధ్రప్రదేశ్..ప్రపంచ వేదికపై ఆంధ్రప్రదేశ్ వారసత్వం
- సాంస్కృతిక పర్యాటకానికి సరికొత్త రూపు..ఏరోస్ ఇన్నోవేషన్‌తో 'కల్చరల్ ఏఐ' భాగస్వామ్యం
- ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా నిలపడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్న మంత్రి కందుల దుర్గేష్




ప్రపంచంలోనే మొట్టమొదటి 'లార్జ్ కల్చరల్ మోడల్స్' ఎకోసిస్టమ్ ఏర్పాటుపై ముంబయి లో జరుగుతున్న 24వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అమ్యూజ్‌మెంట్ పార్క్స్ అండ్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోలో రెండో రోజు మిగతా 2లో

## నియామకంలో తన ప్రమేయం ఉండాల్సిందె



- ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా మొజ్తబా ఖమేనీ నియామకం
- ఈ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన డొనాల్డ్ ట్రంప్
- "అతను ప్రశాంతంగా జీవించలేడు" అంటూ ఘాటు హెచ్చరిక

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తారస్థాయికి చేరాయి. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ఎంపికైన మొజ్తబా ఖమేనీని లక్ష్యంగా చేసుకుని అమెరికా అధ్యక్షుడు మిగతా 2లో

## ఇరాన్‌పై అమెరికా యుద్ధంతో ప్రయోజనం పొందుతున్న దేశం రష్యా




- పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచంలో ఇంధన ధరలు భారీగా పెరుగుతున్నాయన్న అధ్యక్షుడు
- ఈ యుద్ధం వల్ల గెలిచిన వారెవరైనా ఉన్నారా అంటే అది రష్యా మాత్రమేనని వ్యాఖ్య
- బ్రస్సెల్స్‌లో ఈయూ రాయబారుల సమావేశంలో ఈయూ అధ్యక్షుడు

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం వల్ల ప్రయోజనం పొందుతున్న ఏకైక దేశం రష్యా అని యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియా కోస్టా అన్నారు. పశ్చిమాసియా మిగతా 2లో

## గల్ఫ్ ఫ్యూచర్ డిసైడ్ చేసేది మీరు కాదు.. మేమే: ఇరాన్



- యుద్ధానికి సంబంధించి ఇరాన్ ఎక్కడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రధానమైన నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లతో పాటు కీలకమైన స్థావరాలను నాశనం చేశామని, యుద్ధం ముగింపు ఒక్కటే మిగిలి ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒకవైపు ప్రకటనలపై ప్రకటనలు చేస్తుంటే.. ఇరాన్ మాత్రం అందుకు ధీటుగా బదులిస్తోంది.

యుద్ధానికి సంబంధించి ఇరాన్ ఎక్కడా తగ్గడం లేదు. ఇరాన్ ప్రధానమైన నేవీ, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌లతో పాటు కీలకమైన స్థావరాలను నాశనం చేశామని, మిగతా 2లో

## ఏపీ ప్రజలు ఆందోళన చెందొద్దు...
## మన వద్ద గ్యాస్ కొరత లేదు



- భారత్ పై పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రభావం
- రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదన్న మంత్రి నాదెండ్ల
- బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని అధికారులకు ఆదేశం
- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలని హెచ్చరిక
- గృహ అవసరాలకే తొలి ప్రాధాన్యత ఇస్తామని స్పష్టీకరణ

రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత లేదని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గృహ, వాణిజ్య అవసరాలకు సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, మిగతా 2లో

## చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో
# ఆర్థిక విధ్వంసం

### ఆర్థిక గణాంకాలతో విరుచుకుపడ్డ జగన్
### రూ. 20 వేల కోట్ల అప్పుల మాయాజాలం

- విచ్చలవిడి దోపిడీ – విశాఖ భూదోపిడీయే నిదర్శనం
- రాష్ట్రాన్ని చంద్రబాబు అప్పుల ఊబిలోకి నెట్టారు: జగన్
- బడ్జెట్‌లో అన్నీ మోసపూరిత అంకెలే ఉన్నాయన్న జగన్
- తాము ఐదేళ్లలో చేసిన అప్పుల కంటే రెండేళ్లలో చంద్రబాబు ఎక్కువ చేశారని ఆరోపణ
- ట్రెజరీలో మినిమం బ్యాలెన్స్ కూడా ఉండటం లేదని విమర్శ
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.
- రాష్ట్రంలో ఆదాయం తగ్గి, అప్పులు అమాంతం పెరిగాయని, దీనికి కాగ్ నివేదికే సాక్ష్యమని పేర్కొన్నారు.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు.బుధవారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆదాయం తగ్గి, అప్పులు అమాంతం పెరిగాయని, దీనికి కాగ్ నివేదికే సాక్ష్యమని పేర్కొన్నారు. మిగతా 2లో

## పానిక్ హార్వెస్టింగ్ చేయొద్దు.. రొయ్యల రైతులకు మంత్రి సూచన



- వైసీపీది తప్పుడు ప్రచారం: అచ్చెన్న
- మధ్యప్రాచ్యం దేశాల్లో ఉద్రిక్తతలు, గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులపై ఆక్వా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.
- ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సభ్యులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మధ్యప్రాచ్యం దేశాల్లో ఉద్రిక్తతలు, గల్ఫ్ ప్రాంతంలో ఏర్పడిన పరిస్థితులపై ఆక్వా రైతులు ఆందోళన మిగతా 2లో

# ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

డాక్టర్ సాయిశ్రీ

గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు పోషకాహారం, విశ్రాంతి తప్పనిసరి




**ప్యాపిలి, మార్చి 11, (సీమకిరణం న్యూస్) :** గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులు పోషకాహారం, విశ్రాంతి మరియు ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని డాక్టర్ సాయిశ్రీ పేర్కొన్నారు. స్థానిక పీహెచ్సీలో బుధవారం ప్రధాన మంత్రి మాతృ వందన యోజనా సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో 58మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ సాయిశ్రీ మాట్లాడుతూ ఆరోగ్యమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టికాహారలు ఎక్కువపాలు,పండ్లు, ఆకుకూరలు, పప్పు, మాంసము, చేపలు వగైరా తీసుకోవాన్నారు. మొదటి ఆరునెలలు నెలకొకసారి, ఏడు - ఎనిమిది నెలల్లో నెలకు రెండు సార్లు, తొమ్మిదోనెలలో వారానికొకసారి వైద్యపరీక్షలు అవసరము . సొంతముగా మందులు వాడడము, ఎక్సరేలు తీయించుకోవడము చేయకండి. ఎత్తు మడమల చెప్పులు వాడకండి, గర్భం ధరించిన స్త్రీలు నిత్యం సంతోషంగా ఉండాలన్నారు. దీంతో పుట్టబోయే శిశువు కూడా అలాగే ఉంటుంది. మొదటి మూడునెలలు, చివరి నెలలో దూరప్రయాణాలు, కారు స్కూటరు నడపడము, చేయరాదు, విశ్రాంతి తీసుకోవాలి . రక్తస్రావము, ఉమ్మనీరు పోవడము, శిశువు కదలిక తగ్గినట్లు అనిపించినప్పుడు, కడుపు నొప్పి వచ్చినా డాక్టర్ ని సంప్రదించాలని తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ల కొరతను ఆసరాగా చేసుకుని సైబర్ మోసాలు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్




**కర్నూలు క్రైమ్, మార్చి 11, (సీమకిరణం న్యూస్):** ప్రస్తుతం చోటు చేసుకుంటున్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో గ్యాస్ సిలిండర్ల కొరత ను ఆసరాగా చేసుకుని కొంతమంది సైబర్ నేరగాళ్లు ప్రజలను భయపెట్టి గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిచిపోతుందని వెంటనే బుకింగ్ చేయాలి, ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయి వంటి తప్పుడు సందేశాలు పంపిస్తూ సైబర్ మోసాలకు పాల్పడే అవకాశాలు ఉన్నాయని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ బుధవారం తెలిపారు. సోషల్ మీడియా, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు లేదా నకిలీ లింక్‌ల ద్వారా గ్యాస్ సబ్సిడీ, గ్యాస్ బుకింగ్ ప్రత్యేక డిస్కౌంట్ ల పేరుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలు జరుగుతాయన్నారు. ఇలాంటి సందేశాలు వచ్చినప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు. గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం అధికారిక గ్యాస్ ఏజెన్సీ యాప్‌లు లేదా అధికారిక వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించాలి. తెలియని వ్యక్తులు పంపే లింక్‌లపై క్లిక్ చేయకూడదు. ఫోన్ ద్వారా అడిగినా ఓటిపి, బ్యాంక్ వివరాలు, యూపీఐ పిన్ వంటి గోప్యమైన సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదు. సోషల్ మీడియాలో వచ్చే నకిలీ ఆఫర్లు, తప్పుడు ప్రచారాలను నమ్మకూడదు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి , సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

# ప్రతి ఒక్కరు సేవా కార్యక్రమాల్లో ముందుండాలి : మేయర్ సుజాత




**నెల్లూరు సిటీ, మార్చి 11, (సీమకిరణం న్యూస్) :** నేటి సమాజంలో ప్రతి ఒక్కరు సేవా రంగంలో ముందుండి,విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహించాలని నెల్లూరు నగర మేయర్ దేవరకొండ సుజాత,నగర డిప్యూటి మేయర్ ఎస్.ఆర్.తహసీన్ ఇంతియాజ్ పేర్కొన్నారు.సీనియర్ జర్నలిస్ట్,నగర సామాజిక సంఘ సేవకుడు మొహమ్మద్ నయీం ఖాన్ ఆధ్వర్యంలో,రంజాన్ మాసాన్ని పుసర్కరించుకొని బుధవారం కోటమిట్టనందుగల మునిసిపల్ భవనము నందు మునిసిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు,ఆహారం,పండ్లు అందించారు. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని రంగాల్లో విశేష ఆదరణ పొందిన మహిళామణులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన మేయర్,డిప్యూటి మేయర్ మాట్లాడగా,మహిళామణులు అయిన ప్రముఖ న్యాయవాది రమాదేవి,తెదేపా మహిళా నాయకురాలు కోలగట్ల శ్రీదేవి,లబ్బైక్ టూర్స్ అండ్ ట్రావెల్స్ అధినేత్రి సయ్యద్ షబానా పర్వాన్,43వ డివిజన్ శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రవలికా రెడ్డి,తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్ట్ ఎ.జయప్రకాష్ ప్రారంభించగా ఈ కార్యక్రమములో ఎన్.ఆర్. ఐ.రఫీ అహ్మద్,43వ డివిజన్ ఉపాధ్యక్షులు రఫీ అహ్మద్,43వ డివిజన్ అధ్యక్షులు జమీర్, జర్నలిస్ట్ హమీద్ హుసేన్,తదితరులున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అధునాతన సేవలు







కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు

ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ

**కర్నూలు వైద్యం, మార్చి 11, (సీమకిరణం న్యూస్) :** ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అధునాతన సేవలతో పాటు డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు లక్షణాలను ముందుగానే గుర్తించి వైద్యులను సంప్రదించాలని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రపంచ కిడ్నీ దినోత్సవం పురస్కరించుకొని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నెఫ్రాలజీ విభాగం ఆధ్వర్యంలో బుధవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కర్నూలు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుండి ప్రారంభమై, రాజ్‌విహార్ సెంటర్ వరకు కొనసాగింది. తిరిగి రాజ్‌విహార్ సెంటర్ నుండి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి వరకు కోనసాగింది. సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లుతో పాటు నెఫ్రాలజీ డాక్టర్లు మరియు, నర్సింగ్ విద్యార్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ




కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు అధునాతన చికిత్సలు మరియు డయాలసిస్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రజలు లక్షణాలను ముందుగానే గుర్తించి వైద్యులను సంప్రదించాలి. ముఖ్యంగా పర్యావరణాన్ని కాపాడుకుంటూ, ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరుచుకోవాలి," అని అన్నారు. ఈ కార్యక్రమంలో



నెఫ్రాలజీ విభాగము నుండి డాక్టర్ సోమ అనంత్ అసోసియేట్ ప్రొఫెసర్ మరియు హెచ్వోడి, డాక్టర్ వెంకట పక్కి రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ శ్రీధర్ శర్మ అసిస్టెంట్ ప్రొఫెసర్ మరియు వైద్య సిబ్బంది, డయాలసిస్ టెక్నీషియన్స్, 200 వందలకు పైగా నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆటో డ్రైవర్ ను ఆదుకుందాం

పసిరికలు, లివర్, టీబీ వ్యాధులతో అల్లాడుతున్న వైనం

కష్టకాలంలో చేయూతను అందిద్దామంటున్న

హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ

**వెల్దుర్తి, మార్చి 11, (సీమకిరణం న్యూస్):** వెల్దుర్తి పట్టణానికి చెందిన నిరుపేద ఆటోడ్రైవర్ యాసీన్ తన టాటా ఏసి ఆటో నడుపుతూ తల్లి, మతిస్థిమితం లేని చెల్లి, భార్య, ఇద్దరు మగ పిల్లలను పోషించుకునేవాడు. విధి ఆడిన వింత నాటకంలో అతని చిన్నప్పుడు లారీ డ్రైవర్ గా ఉన్న తండ్రి చాంద్ బాషా మరణించాడు. అతని తల్లే కష్టపడి తన ఇద్దరు కుమారులను, మతిస్థిమితం లేని కుమార్తె ను పెంచి పెద్ద చేసింది. తన ఇద్దరు కుమారులకు వివాహం చేసింది. అందరు కలిసి ఉంటున్నారు. తల్లి బాధ్యతను భుజాన వేసుకున్న పెద్ద కుమారుడు యాసీన్ ఆటో నడుపుతూ తల్లి, చెల్లి,తన కుటుంబాన్ని పోషించేవాడు.యాసీన్ భార్య షమీమ్ బాను గత 4సంవత్సరాల క్రితం కాన్సర్ తో చనిపోయింది. తన ఇద్దరు కుమారులను చూసుకుంటూ అతను జీవనం సాగించేవాడు. అయితే ఇటీవల లివర్, పసిరికలు, టీబీ వ్యాధికి గురై అవస్థలు పడుతున్నాడు. ఆర్థిక ఇబ్బందులతో ఆటో అమ్మేశాడు. వెల్దుర్తి సిహెచ్ సీ వైద్యశాల లో అడ్మిట్ అయ్యాడు. వ్యాధులు తీవ్రమై కర్నూలు గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. డిశ్చార్జ్ అయి ఇప్పుడు ప్రస్తుతం ఇంట్లోనే ఉన్నాడు. దాతలు ముందుకు వచ్చి ఆటో డ్రైవర్ యాసీన్ కుటుంబాన్ని ఆదుకోవాలని హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వివిఎం హారిసింహనాయుడు పిలుపు నిచ్చారు. తన వంతుగా ఆయన అతని ఇంటికి వెళ్ళి కొంత ఆర్థిక సహాయంగా నగదును, పండ్లు అందించి ధైర్యం చెప్పారు హరి సింహ నాయుడు చేస్తున్న సహాయం తెలుసుకొని సీనియర్ జర్నలిస్టు అమీర్ భాష కుమారుడు అర్హన్ తన కిడ్డి బ్యాంకులో దాచుకున్న నగదును తాను కూడా అందించి మానవత్వం నిరుపించుకున్నాడు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరి సింహనాయుడు, సొసైటీ సభ్యులు ఖాదర్ బాష, చిన్నారి అర్హన్ పాల్గొన్నారు.



# అక్రిడేషన్ నిబంధనలపై హైకోర్టులో కీలక మలుపు

G.O. 84పై సవాల్ చేసిన రిట్ పిటిషన్ డివిజన్ బెంచ్‌కు

ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ముందు నేడే విచారణ

జర్నలిస్టే పార్టీ--ఇన్--పర్సన్‌గా న్యాయపోరాటం

**అమరావతి , మార్చి 11, (సీమకిరణం న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అక్రిడేషన్ విధానంపై దాఖలైన రిట్ పిటిషన్ విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. చిన్న సర్క్యులేషన్ పత్రికలు, గ్రామీణ జర్నలిస్టుల హక్కులకు సంబంధించిన ఈ కేసు ఇప్పుడు ఇద్దరు న్యాయమూర్తులతో కూడిన డివిజన్ బెంచ్ ముందు విచారణకు మారింది. నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (నారా) తరఫున భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద దాఖలైన ఈ రిట్ పిటిషన్‌లో ప్రభుత్వం జారీ చేసిన G.O.వీం.చీశీ.84 (19-08-2025) ద్వారా అమల్లోకి వచ్చిన "ఆంధ్రప్రదేశ్ స్టేట్ మీడియా అక్రిడేషన్ రూల్స్ -- 2025" ను సవాల్ చేశారు. హైకోర్టు రికార్డుల ప్రకారం ఈ కేసు ఔ్యా. చీశీ.6623/2026 గా నమోదు అయింది. మొదట ఈ కేసు సింగిల్ బెంచ్ ముందు విచారణకు వచ్చినప్పటికీ, ప్రాథమిక వాదనలు వినిపించిన అనంతరం సరైన బెంచ్ ముందు విచారణ జరపాలని ఆదేశించారు. అనంతరం ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు ఈ కేసును డివిజన్ బెంచ్కు బదిలీ చేశారు. ఈ కేసు ఇప్పుడు జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ మరియు జస్టిస్ ఆర్. రఘునందన్ రావులతో కూడిన ధర్మాసనం ముందు విచారణకు లిస్ట్ అయింది. ఈ కేసులో మరో విశేషం ఏమిటంటే ఎటువంటి అడ్వకేట్ సహాయం లేకుండా జర్నలిస్టే పార్టీ--ఇన్--పర్సన్‌గా స్వయంగా వాదనలు వినిపించడం. ఏ-అక్రిడేషన్ -- ఎంపానెల్‌మెంట్ వివాదం హైకోర్టుకు ఈ రిట్ పిటిషన్‌లో ప్రధానంగా ప్రభుత్వం జారీ చేసిన +.ా.84ను సవాల్ చేశారు. ఈ జీవో ద్వారా రాష్ట్రస్థాయి మీడియా అక్రిడేషన్ పొందాలంటే తప్పనిసరిగా ఐ అండ్ పిఆర్ ఎంపానెల్‌మెంట్ ఉండాలని నిబంధన విధించారు.




**పిటిషనర్ వాదన ప్రకారం:**

అక్రిడేషన్ అనేది జర్నలిస్టు వృత్తిపరమైన గుర్తింపు, ఎంపానెల్‌మెంట్ అనేది ప్రభుత్వ ప్రకటనల పరిపాలనా ప్రక్రియ ఈ రెండు పూర్తిగా వేర్వేరు అంశాలను ఒకటిగా కలపడం చట్టబద్ధం కాదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ విధానం వల్ల చిన్న సర్క్యులేషన్ పత్రికలు మరియు గ్రామీణ జర్నలిస్టులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారని కూడా ఆరోపించారు.

**కేసు వివరాలు:**

కోర్టు : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు -- అమరావతి
కేసు నంబర్ : W.P. No.6623/2026
దాఖలు తేదీ : 04 ఫిబ్రవరి 2026
రిజిస్ట్రేషన్ తేదీ : 07 మార్చి 2026
పిటిషనర్ : నేషనల్ యాక్టివ్ రిపోర్టర్స్ అసోసియేషన్ (నారా)
ప్రతివాది : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సవాల్ చేసిన జీవో : G.O.వీం.చీశీ.84 (19-08-2025)
చట్టం : భారత రాజ్యాంగం -- ఆర్టికల్ 226
4 కోర్టులో పెండింగ్ పిటిషన్లు
ఈ రిట్ పిటిషన్‌తో పాటు:
IA/1/2026 -- స్టే పిటిషన్
అక్రిడేషన్ నిబంధనల అమలుపై తాత్కాలిక స్టే కోరుతూ దాఖలు.
IA/2/2026 -- డైరెక్షన్ పిటిషన్
జర్నలిస్టులకు తాత్కాలిక ఉపశమనం కల్పించాలని కోరుతూ దాఖలు.

5 ఎందుకు ఈ కేసు కీలకం?

ఈ కేసు ప్రభావం: చిన్న సర్క్యులేషన్ పత్రికలు, గ్రామీణ జర్నలిస్టులు, స్వతంత్ర మీడియా ప్రతినిధులు పై పడే అవకాశం ఉంది. అక్రిడేషన్ విధానం, ప్రభుత్వ ప్రకటనల పంపిణీ విధానం, మీడియా స్వేచ్ఛ వంటి అంశాలపై ఈ కేసు ప్రభావం చూపే అవకాశం ఉందని మీడియా వర్గాలు భావిస్తున్నాయి.



జామీయా మస్జీద్ లో ఇఫ్తార్ విందు ఇచ్చిన వెల్దుర్తి సీఐ, ఎస్సైలు

# ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు

**వెల్దుర్తి, మార్చి 11, (సీమకిరణం న్యూస్ ) :** రంజాన్ మాస ఉపవాస దీక్షలతో పుణ్యఫలం, ఆరోగ్యం చేకూరుతుందని వెల్దుర్తి సర్కిల్ సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ అన్నారు. స్థానిక వెల్దుర్తి జామీయా మస్జీద్ లో బుధవారం సాయంత్రం ముస్లిం సోదరుల ప్రార్థనల అనంతరం సీఐ యుగంధర్, ఎస్సై నరేష్ సిబ్బందితో కలిసి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వారు స్వయంగా ముస్లిం సోదరులకు వడ్డించారు. ఈ సందర్భంగా ముస్లిం గురువులు, జామియా మసీద్ కమిటీ సభ్యులు దువా అనంతరం సీఐ యుగంధర్,ఎస్సై నరేష్ లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ యుగంధర్, ఎస్ఐ నరేష్ లు మాట్లాడుతూ ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయన్నారు. రంజాన్ మాసం త్యాగానికి, దానధర్మాలకు, దైవచింతనకు ప్రతీక



అని, ఈ మాసంలో ఉపవాస దీక్షలు, ప్రార్థనలు చేయడం ద్వారా మనలోని చెడు ఆలోచనలను, అలవాట్లను విడిచిపెట్టి మంచి మార్గంలో నడవడానికి దోహదం చేస్తుందన్నారు. ఉపవాసాలు ఉండే ముస్లింలు వేసవి కాలంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రజలు అన్ని పండుగలను ప్రశాంత వాతావరణంలో కలిసి మెలిసి ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకోవాలని వారు సూచించారు. అనంతరం ముస్లిం గురువులు మాట్లాడుతూ అల్లాహ్ దీవెనలతో మీరు మీ కుటుంబసభ్యులు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గురువులు,కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండిగో CEO రాజీనామా..!

## ఆయన ప్లేస్‌లో సంస్థను నడిపించేది ఎవరంటే?



భారతదేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ తన పదవికి రాజీనామా చేశారు. గత మూడు నెలలుగా ఎదురైన కార్యకలాపాల సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాత్కాలికం గా రాహుల్ భాటియా సంస్థ నిర్వహణ బాధ్యతలు చేపడతారు. భారతదేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. గత మూడు నెలలుగా ఎయిర్‌లైన్ కార్యకలాపాల్లో ఎదురైన సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం కొత్త సీఈఓని నియమించే వరకు ఎయిర్‌లైన్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ భాటియా సంస్థ నిర్వహణ బాధ్యతలను చేపడతారు. ఇండిగోను నిర్వహిస్తున్న సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా మాట్లాడుతూ.. కంపెనీ సంస్కృతిని బలోపేతం చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వినియోగదారులకు మరింత విశ్వసనీయమైన సేవలను అందించడం లక్ష్యంగా రాహుల్ భాటియా తిరిగి బాధ్యతలు చేపడుతున్నారని తెలిపారు.

### 4,500 విమానాలు రద్దు

గత డిసెంబర్ మొదటి వారంలో ఇండిగో దాదాపు 4,500 విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది. పైలట్ డ్యూటీ సమయాలకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను పాటించడంలో సమస్యలు తలెత్తడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్‌లైన్ క్షమాపణలు చెప్పింది. ఈ సంఘటన భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగంలో పోటీ పరిస్థితులపై కూడా చర్చకు దారి తీసింది. ఇండిగోలో అతిపెద్ద వాటాను ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ కలిగి ఉంది. డిసెంబర్ నాటికి ఈ సంస్థకు ఇండిగో ఆపరేటర్ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌లో సుమారు 35.69 శాతం వాటా ఉంది.

### షేర్ మార్కెట్‌లో పెరుగుదల

సీఈఓ రాజీనామా వార్తల మధ్య కూడా కంపెనీ షేర్లు పెరుగుదల నమోదు చేశాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ షేర్లు బీఎస్ఈలో 3.46 శాతం లేదా రూ.146.45 పెరిగి రూ.4,382.45 వద్ద ముగిశాయి. ట్రేడింగ్ సమయంలో షేర్ ధర రూ.4,475.25 వరకు పెరిగింది. నిపుణుల ప్రకారం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం, యుద్ధ ఉద్రిక్తతలు తగ్గవచ్చని డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల కారణంగా విమానయాన రంగ షేర్లకు మద్దతు లభించిందని చెబుతున్నారు.

## మహిళలకు అదిరిపోయే శుభవార్త.. ష్యూరిటీ లేకుండా 10లక్షల వరకు లోన్.. ఇలా చేస్తే చాలు!



కేంద్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ష్యూరిటీ లేని రుణాలను అందిస్తోంది. సొంత వ్యాపారం ప్రారంభించాలనుకునే లేదా విస్తరించాలనుకునే మహిళలకు ఇది గొప్ప అవకాశం. శిశు, కిషోర్, తరుణ్ లోన్ల ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా సులభంగా రుణాలు పొందవచ్చు. కాబట్టి దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాల ఏమిటో తెలుసుకోండి. ఒకప్పుడంటే మహిళలు కేవలం ఇంటికి మాత్రమే పరిమితమయ్యేవారు. కానీ ఇప్పుడు పురుషులతో సమానంలో అన్ని రంగాల్లో వాళ్లు కూడా రానిస్తున్నారు. పురుషులకు తాము కూడా తక్కువేమి కాదని నిరూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారిని మరింత ఆర్థికంగా బలపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకంతో మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోల్పడుతుంది. ఈ పథకం కింద సొంత వ్యాపారం పెట్టుకోవాలనుకునే మహిళలకు కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షల వరకు ష్యూరిటీ లేని రుణాలను అందిస్తోంది. కాబట్టి ఈ పథకం కింద ఎలా రుణాలు పొందాలి.. దీనికి ఎలా దరఖాస్తు చేసుకోవాలో పూర్తి సమాచారం తెలుసుకుందాం. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం ప్రధాన లక్ష్యం ఏమిటంటే స్వయం ఉపాధిని ప్రోత్సహించడం. అంటే ఈ పథకంలో ఉన్న పెద్ద వెసులుబాటు ఏమిటంటే మీరు ఎలాంటి ష్యూరిటీ లేకుండా లోన్ పొందవచ్చు. మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి, ముఖ్యం ప్రభుత్వం దీనిని మూడు వర్గాలుగా విభజించింది అవేంటంటే, శిశు లోన్, కిషోర్ లోన్, తరుణ్ లోన్

**మూడు వర్గాలుగా లోన్ విభజన**

శిశు లోన్: ఇది కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించాలనుకునే వారికి లేదా చాలా చిన్న స్థాయిలో ఉన్న వ్యాపారుల కోసం ఉద్దేశించబడింది దీనికి కింద రూ. 50,000 వరకు రుణం పొందవచ్చు.

కిషోర్ లోన్: వ్యాపారాన్ని ఇప్పటికే ప్రారంభించి, దానిని మరికొంత విస్తరించాలనుకునే వారికి ఈ లోన్ ఇస్తారు. దీనికి కింద రూ. 50,000 నుండి రూ. 5 లక్షల వరకు రుణం పొందచ్చు.

తరుణ్ లోన్: ఎవరైనా వ్యాపారం స్టార్ట్ చేసి బాగా నడుస్తుంటే దాన్ని పెద్ద ఎత్తున విస్తరించడానికి లేదా ఆధునీకరించడానికి ఈ లోన్ ఇస్తారు. ఈ పథకం కింద రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు రుణం పొందచ్చువు.

**మహిళలకు ప్రత్యేక ప్రయోజనాలు**

ఈ ముద్ర పథకం కింద మహిళా దరఖాస్తుదారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. అనేక బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మహిళా వ్యవస్థాపకులకు 0.25% నుండి 0.50% వరకు ప్రత్యేక వడ్డీ రేటు రాయితీలను కూడా అందిస్తాయి. అంతేకాకుండా, రుణ ప్రక్రియ కూడా చాలా సులభం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళలు దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు.

ఏ ప్రయోజనం కోసం రుణం పొందవచ్చు?

మీ ఆసక్తిని బట్టి మీరు ఏదైనా చిన్న వ్యాపారానికి దరఖాస్తు చేసుకోవచ్చు, టైలరింగ్ లేదా బోటిక్ షాప్, లేదా బ్యూటీ పార్లర్ లేదా సెలూన్ , టిఫిన్ సర్వీస్ లేదా ఊరగాయ-తాటి వ్యాపారం, చేతిపనులు, కుటీర పరిశ్రమలు, కిరాణా దుకాణం లేదా ఏదైనా చిన్న తయారీ యూనిట్ ఇలా మీరు ఏ వ్యాపారం పెట్టుకోవాలి అన్న ముధ్ర పథకం కింద లోన్ పొందచ్చు. దరఖాస్తు చేయాలి?

## ఏటీఎంలు వాడేవారికి గుడ్ న్యూస్.. ఇక నుంచి రూ.10, రూ.20, రూ.50 నోట్లు కూడా విత్ డ్రా.. ఎలానో చూడండి..



చిన్న విలువ నగదు డిమాండ్‌ను నోట్లు, నాణేల కలయిక ద్వారా తీర్చవచ్చని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి కీలక ప్రకటన చేశారు. ఏటీఎంల ద్వారా చిన్న కరెన్సీ నోట్ల విత్ డ్రాపై ప్రకటన చేశారు. ఏటీఎంలలో ప్రస్తుతం రూ.500, రూ.200, రూ.100 నోట్లు వస్తున్నాయి. అన్నింటికంటే రూ.500 నోట్లు ఎక్కువగా వస్తున్నాయి. అయితే పెద్ద నోట్లను మాత్రమే ఏటీఎం నుంచి విత్ డ్రా చేసుకునే వెసులుబాటు ఉండగా.. చిన్న నోట్లను ఉపసంహరించుకునే సదుపాయం ఇప్పటివరకు అందుబాటులో లేదు. అయితే త్వరలో ఏటీఎం నుంచి రూ.10, రూ.20, రూ.50 లాంటి చిన్న నోట్లను కూడా విత్ డ్రా చేసుకోవచ్చు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా సాంప్రదాయ ఏటీఎంల నుంచి చిన్న విలువ కలిగిన నోట్లను పంపిణీ చేసే కార్యక్రమం మోదలైందని రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. దేశంలో చిన్న నోట్ల కొరత లేదని స్పష్టం చేశారు.

### తగినంతగా అందుబాటులో..

పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు పంకజ్ చౌదరి సమాధానమిస్తూ.. దేశంలో చిన్న నోట్ల కొరత లేదని, తగినంతగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రూ.10, రూ.20, రూ.50 చిన్న విలువ కలిగిన నోట్లు ఇప్పటికే తగినంత సంఖ్యలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.500, రూ.100, రూ.200 నోట్లు ఏటీఎంల నుంచి ఎక్కువగా వస్తున్నాయి. వీటి ద్వారా ఏదైనా కొనుగోలు చేయాలంటే చిల్లర సమస్య ఏర్పడుతుంది. ఇక ప్రజలు ఆన్‌లైన్‌లో ఎక్కువగా చెల్లింపులు చేయడం వల్ల చిన్న నోట్ల కొరత ఏర్పడుతుంది. అయితే దీనికి చెక్ పెట్టేందుకు ఏటీఎంల నుంచి చిన్న నోట్లను కూడా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. చిల్లర సమస్యను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రత్యేక చిన్న విలువ డిస్పెన్సర్లు పరీక్షించబడుతున్నాయని, ఇవి ప్రజలు నేరుగా చిన్న కరెన్సీ నోట్లను విత్ డ్రా చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు. ప్రజలను ఏటీఎంల నుంచి ఈ విధానంలో చిల్లర పొందగలుగుతారని పేర్కొన్నారు.

### ఎన్ని నోట్లు ఉన్నాయంటే..?

చిన్న కరెన్సీ నోట్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే దానిపై కేంద్ర ప్రభుత్వ రాజ్యసభలో వివరాలు వెల్లడించింది. ఫిబ్రవరి 26 వరకు కేంద్ర బ్యాంకు రూ.439.4 కోట్ల విలువైన రూ.10 నోట్లు సరఫరా చేయగా.. రూ.193.7 కోట్ల రూ.20 నోట్లు, రూ.130 కోట్ల రూ.50 నోట్లు సరఫరా చేసినట్లు తెలిపింద. ఇక గత ఆర్థిక సంవత్సరంలో రూ.180 కోట్ల రూ.10 నోట్లు, రూ.150 కోట్ల రూ.20 నోట్లు సరఫరా చేయగా.. ఇక రూ.300 కోట్ల రూ.50 నోట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పంపిణీ చేసినట్లు స్పష్టం చేసింది. వివిధ విలువల కరెన్సీలకు ఉన్న డిమాండ్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రమం తప్పకుండా సమీక్షిస్తుందని, ఎన్ని నోట్లను ముద్రించాలో సిఫార్సు చేస్తుందని పేర్కొంది.

## ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు శుభవార్త.. త్వరలోనే రూ.7,500కి పెరగనుందా..? కేంద్రం నిర్ణయం..!




ఈపీఎఫ్‌వో పెన్షన్ పరిమితి పెంచాలనే డిమాండ్లు తీవ్రతరం అవుతున్నాయి. ప్రస్తుతం కనీస పెన్షన్ లిమిట్ రూ.వెయ్యిగా ఉంది. అయితే దీనిని రూ.7,500కు పెంచాలనే డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే పెంచుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటివరకు క్లారిటీ లేదు. ఈపీఎఫ్‌వో కనీస నెలవారీ పెన్షన్ ప్రస్తుతం రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఉద్యోగ సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్నేళ్లుగా ఈ విషయంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అంతేకాకుండా ఆందోళన కూడా చేపడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూనే ఉన్నాయి. ఈపీఎస్-95 పథకం కింద కనీస పెన్షన్ రూ.వెయ్యిగా 2014లో నిర్ణయించారు. అయితే గత 11 ఏళ్లుగా ఇందులో ఎలాంటి మార్పులు చేయలేదు. పెరుగుతున్న ఖర్చులు, పెరుగుతున్న ద్రవ్యల్బణం, మెడికల్ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని పెన్షన్ పరిమితిని పెంచాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. అందులో భాగంగా మార్చి 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఈ ఆందోళనల్లో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొంటున్నారు. ఈపీఎస్-95 జాతీయ ఆందోలన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఆందోళనలు జరుగుతున్నాయి.

### రూ.7,500కు పెంచాలని డిమాండ్

ప్రస్తుతం ఈపీఎఫ్‌వో కనీస నెలవారీ పెన్షన్ పరిమితి రూ.వెయ్యి ఉండగా.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల క్రమంలో రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 30 నుంచి 35 సంవత్సరాలుగా లక్షలాది మంది పెన్షనర్లు ఈపీఎఫ్‌వోకు విరాళాలు అందిస్తున్నారు. ప్రస్తుతం సగటు నెలవారీ పెన్షన్ రూ.1,171గా ఉంది. అయితే తమ రోజువారీ ఖర్చులను ఈ పెన్షన్ సరిపోవడం లేదని పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. అనేక ప్రభుత్వ పథకాలు చందాలు కూడా లేకుండా పెన్షన్ అందిస్తున్నాయని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పెన్షన్ రిటైర్మెంట్ అయ్యాక వృద్ధాప ఖర్చులకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణంతో పోలిస్తే పెన్షన్ సొమ్ము చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస పెన్షన్ పరిమితి రూ.7,500కు పెంచి మెరుగైన సామాజిక భద్రత లభిస్తుందని డిమాండ్ చేస్తున్నారు.

### డూ ఆర్ డై పేరుతో నిరసన

డూ ఆర్ డై పేరుతో ఉద్యోగ సంఘాలు ఈ నిరసన చేపడుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లోని పెన్షనర్లు ఈ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అనేక రాజకీయ పార్టీల ఎంపీలు కూడా ఈ నిరసనలకు మద్దతు తెలుపుతున్నారు. ఇక పెన్షన్ పరిమితి పెంచడంతో పాటు డియర్ నెస్ అలవెన్స్, కుటుంబ పెన్షన్, పెన్షనర్ల కుటుంబసభ్యులు ఉచిత ఆరోగ్య సంరక్షణ కోసం డిమాండ్ చేస్తున్నారు. నవంబర్ 4,2022న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అర్హులైన ఉద్యోగులందరికీ అధిక పెన్షన్ ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. 8.1 మిలియన్ల మంది పెన్షనర్లు తొమ్మిది ఏళు ్లగా పెన్షన్ లిమిట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావడం లేదు.

## FDI నిబంధనల్లో సడలింపు! ఇక చైనా కంపెనీలకు తలుపులు తెరిచినట్టేనా?



ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ ఖీణ× నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. 2020లో భూ సరిహద్దు దేశాల పెట్టుబడులకు తప్పనిసరి అనుమతి విధానాన్ని (ప్రెస్ నోట్-3) సడలించింది. దీనివల్ల చైనా వంటి దేశాల కంపెనీలు భారతీయ సంస్థలతో జాయింట్ వెంచర్‌లు ఏర్పాటు చేయడానికి సులభతరం అవుతుంది. IBC, కార్పొరేట్ చట్టాల్లో సవరణలకూ ఆమోదం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) నిబంధనల్లో కీలక మార్పులు చేశారు. ఈ నిర్ణయంతో భారతదేశంతో భూ సరిహద్దు పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు కొంత ఉపశమనం లభించింది. ముఖ్యంగా చైనాకు చెందిన కంపెనీలు భారతీయ సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్‌ల ద్వారా వ్యాపారం చేయడానికి మార్గం సుగమమైంది. 2020లో కోవిడ్ మహమ్మారి సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రెస్ నోట్-3 అనే విధానాన్ని అమలు చేసింది. దీని ప్రకారం భారత్‌తో భూ సరిహద్దు పంచుకునే దేశాల నుండి వచ్చే పెట్టుబడులకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి అవసరం. దీనిని అవకాశవాద టేకోవర్లు లేదా భారతీయ కంపెనీలను విదేశీ సంస్థలు ఆక్రమించకుండా నిరోధించడానికి తీసుకువచ్చారు. అయితే ఇప్పుడు కేంద్రం ఆ నిబంధనల్లో కొంత సడలింపు ఇచ్చింది. దీని వల్ల చైనా సహా సరిహద్దు దేశాలకు చెందిన కంపెనీలు భారతీయ సంస్థలతో కలిసి పెట్టుబడులు పెట్టడానికి సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని భారతీయ కంపెనీలు చైనా సంస్థలతో జాయింట్ వెంచర్‌ల కోసం ఎదురుచూస్తున్నాయి.

### IBC, కార్పొరేట్ చట్టాల్లో మార్పులు

ఈ సమావేశంలో ప్రభుత్వం ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్‌కు సంబంధించిన సవరణలకూ ఆమోదం తెలిపింది. 2025లో తీసుకురాబోయే సవరణల ద్వారా దివాలా ప్రక్రియను మరింత సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే కార్పొరేట్ చట్టాల సవరణ బిల్లుకూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం చైనా భారత్‌కు రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2024-25లో భారత్ నుంచి చైనాకు ఎగుమతులు 14.25 బిలియన్ డాలర్లు కాగా, 2023-24లో ఇది 16.66 బిలియన్ డాలర్లుగా ఉంది. మరోవైపు చైనా నుంచి దిగుమతులు 113.45 బిలియన్ డాలర్లకు పెరిగాయి. దీంతో రెండు దేశాల మధ్య వాణిజ్య లోటు కూడా పెరిగింది. 2023-24లో ఇది సుమారు 85 బిలియన్ డాలర్లు ఉండగా, 2024-25లో 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జనవరి కాలంలో భారత్ చైనాకు ఎగుమతులు 15.88 బిలియన్ డాలర్లు, దిగుమతులు 108.18 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

## తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. రేపే ప్రారంభం.. రూట్, టైమింగ్స్ ఇవే..



తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఏపీ, తెలంగాణకు రైల్వేశాఖ మరో అమృత్ భారత్ రైలు ప్రకటించింది. ఇది తమిళనాడు నుంచి కేరళ మీదుగా ఏపీ, తెలంగాణకు సర్వీసులు అందించనుంది. ఈ నెల 11వ తేదీన దీనిని ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రకటన వచ్చింది. తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు తీపికబురు. ఈ మేరకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో అనేక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు సర్వీసులు అందిస్తుండగా.. మరో రైలు సామాన్య ప్రయాణికుల కోసం ప్రవేశపెట్టేందుకు రెడీ అయింది. ఈ మేరకు రైలు ప్రారంభానికి ముహూర్తం కూడా ఫిక్స్ అయింది. ఈ కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 11వ తేదీన ప్రారంభించనున్నట్లు రైల్వేశాఖ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. అలాగే ఈ రైళ్ల టైమ్ షెడ్యూల్స్, ఏయే స్టేషన్లలో ఆగుతుంది? అనే వివరాలను కూడా ప్రకటించింది. వాటి వివరాలు ఏంటో ఒకసారి చూద్దాం.

**ఈ ప్రాంతాల మధ్య సర్వీసులు**

నాగర్ కోయిల్-చర్లపల్లి-నాగర్ కోయల్ మధ్య కొత్త అమృత్ భారత్ రైలు ప్రారంభించేందుకు రైల్వే బోర్డు అనుమతులు మంజూరు చేసినట్లు మార్చి 10వ తేదీన దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. తమిళనాడులోని నాగర్ కోయిల్, హైదరాబాద్‌లోని చర్లపల్లి మధ్య ఈ రైలు సర్వీసులు అందించనుంది. బుధవారం ఈ రైలు ప్రారంభం కానుంది. నాగర్ కోయిల్-చర్లపల్లి(06357) రైలు బుధవారం 17.30 గంటలు నాగర్ కోయిల్ నుంచి బయల్దేరుతుంది. వల్లియూర్ స్టేషన్‌కు 18.20, తిరుణెవల్లికి రూ.19.35, కొవిల్ పట్టికి 20.33, సాతూర్‌కు 20.53కు, విరుదునగర్‌కు 21.53 గంటలకు, మధురైకు 22.40కు, దుండిగల్‌కు 23.43కు, తిరుచాచిపల్లి 01.40, తంజావూర్ 02.43, పాపనాశనంకు 03.05 గంటలకు, కుంభకోణంకు 03.18కు, చిదంబరంకు 5 గంటలు, విల్లుపురం జంక్షన్‌కు 06.55 గంటలకు, చెన్నై ఎగ్మోర్‌కు 09.55కు, సుళ్లూరుపేటకు 11.48కు, నెల్లూరుకు 13.18కు, ఒంగోలుకు 14.48కు, చీరాలకు 15.20కు, బాపట్లకు 15.35కు, తెనాలికి 16.48 గంటలకు చేరుకుంటుంది.

**నాలుగు రాష్ట్రాలకు కనెక్టివిటీ**

ఇక గుంటూరుకు 17.40 గంటలకు, సత్తెనపల్లికి 18.59 గంటలకు, మిర్యాలగూడకు 20.59 గంటలకు, నల్లగొండకు 21.29 గంటలకు చేరుకోనుంది. ఇక చర్లపల్లికి 23.45 గంటలకు చేరుకుంటుందని రైల్వేశాఖ తన ప్రకటనలో తెలిపింది. ఈ రైలు తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలను కవర్ చేస్తోంది. దీంతో నాలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు ప్రయోజనం కలగనుంది. ఇందులో నాన్ ఏసీ స్లీపర్, జనరల్ క్లాసులు అందుబాటులో ఉంటాయి. సదూర ప్రాంతాలకు వెళ్లేవారికి ఇది సేవలు అందించనుంది. తక్కువ ధరతో వీటిల్లో ప్రయాణం చేయవచ్చు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి రెండు అమృత్ భారత్ రైళ్లు ప్రయాణం చేస్తున్నాయి. ఇది మూడో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌గా చెప్పవచ్చు. అటు త్వరలో చర్లపల్లి-కామాఖ్య మధ్య మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే రైల్వేశాఖ నుంచి ప్రకటన రాగా.. త్వరలోనే ప్రారంభించనున్నారని తెలుస్తోంది.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2018/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com